## ప్రతిభ ప్రశంస పత్రం అందుకున్న సిఐ బి.వి. చలపతి



మైదుకూరు, జనవరి 26 ప్రభాతవార్త :
74వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా మైదుకూరు రూరల్ సిఐ బి.వి చలపతి ప్రతిభ ప్రశంస పత్రం అందుకున్నారు. గురువారం కడప పట్టణంలోని పేరెట్ గ్రౌండ్లో నిర్వహించిన 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో ఉత్తమ సేవలు అందించిన సిఐ బి.వి చలపతి జిల్లా కలెక్టర్ విజయరామరాజు, జిల్లా ఎస్పీ అన్బురాజన్ చేతుల మీదుగా ప్రశంస పత్రాం అందుకున్నారు. సిఐ చలపతి ప్రశంస పత్రం అందుకున్నందుకు ఎస్ఐలు మద్దులేటి,రమణ, ఎఎస్ఐ లు, పోలీస్ కానిస్టేబుల్లు, ప్రజలు అభినందనలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు.

## భాజాపా కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



మైదుకూరు, జనవరి 26 ప్రభాతవార్త :
భా.జ.పా కార్యాలయం మైదుకూరులో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. వనిపెంట రోడ్డులో ఉన్నటువంటి భాజపా కార్యాలయంలో పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మాచనూరు సుబ్బరాయుడు ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాచనూరు సుబ్బరాయుడు జాతీయ జెండా ఎగరవేసి జెండా వందనం చేశారు. అనంతరం పార్టీ కార్యకర్తలు, విద్యార్థులతో దేశభక్తి చిత్రపటాలను ప్రదర్శిస్తూ జాతీయ జెండాలతో దేశభక్తులను స్మరించుకుంటూ భారత్ మాతాకీ జై అంటూ జయ జయ ధ్వానాలతో దేశభక్తిని చాటుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు గురించి మాట్లాడుతూ దేశం కోసం ఎంతోమంది అమరులై రక్తాన్ని చిందించి దేశానికి స్వాతంత్రం తీసుకురావడం జరిగిందన్నారు. కార్యక్రమం అనంతరం స్వీట్లు పంచడం జరిగింది. ఈ కార్యక్రమాలలో మండల అధ్యక్షులు రామకృష్ణ, భాజపా పార్టీ సీనియర్ నాయకులు కిషోర్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



బద్వేలు రూరల్, జనవరి 26 ప్రభాతవార్త :
బద్వేల్ స్థానిక తెలుగుగంగ కాలనీలో ఉన్న నారాయణ ఒలంపియాడ్ స్కూల్లో గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు స్వాతంత్ర్య సమర యోధుల వేషదారణలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న పాఠశాల ఎజిఎం రామమోహన రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మన దేశం సర్వ సత్తాక, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా అవతరించిన రోజని ప్రజాస్వామ్య విధి విధానాలను తెలుపుతూ గణతంత్ర శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల ప్రిన్సిపల్ కిశోర్ మాట్లాడుతూ మతాలకు, కులాలకు అతీతంగా జరుపుకునే జాతీయ పండగలలో గణతం త్ర దినోవత్సం ఒకటని తెలిపారు. అనంతరం పాఠశాలలో అక్షరాబ్యాసం కార్యక్రమాని నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ డీన్ శ్రీకాంత్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్స్ రఘురా మిరెడ్డి, పావని, లలిత, రాధ, ఎ.ఓ. కేశవ రెడ్డి, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆల్షిఫాలో ఘనంగా గణతంత్ర వేడుకలు



కడప ఏడురోడ్లు, జనవరి 26, ప్రభాతవార్త:
గురువారం 74వ గణతంత్ర దినోత్సవాన్ని ఆల్షిఫా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మహ్మద్ రఫీ జెండాను ఎగురవేసి గణతంత్ర దినోత్సవం యొక్క విశిష్టతను మానసిక వికలాంగులకు వివరించారు. భారతదేశంలో ఉన్న ప్రతి భారతీయుడు రాజ్యాంగాన్ని గౌరవిస్తూ రాజ్యాంగ ఉల్లంఘన చేయకుండా రాజ్యాంగ పరిధిలోనే ఉంటూ తమ జీవనం సాగిస్తున్నారు. అప్పటి భారత దేశ ప్రధాని జవహర్లాల్నెహ్రూల గొప్పతనం వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని కాపాడుకుంటాం..

**- నీలి శ్రీనివాసరావు**



కడప ఏడురోడ్లు, జనవరి 26, ప్రభాతవార్త:
రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి కాంగ్రెస్ శ్రేణులు ప్రజలతో మమేకమై సిద్ధంగా ఉన్నామని జిల్లా అధ్యక్షులు నీలి శ్రీనివాసరావు అన్నారు. 2024లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే దేశ వ్యాప్తంగా సామాన్యునికి మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నీజర్ అహ్మద్, వెంకటరమణారెడ్డి, అలీఖాన్, నాగరాజు, తిరుమలేష్, హారీఫుల్లా, జిల్లా నేతలు ప్రసాద్ గౌడ్, శ్యామలాదేవి, చెప్పలి పుల్లయ్య, లోకేవ్వరి, మల్లికా బేగం, సూర్యుడు, అయ్యవారయ్య, గౌస్మోదీన్, కుమార్, హరి పాల్గొన్నారు.

## ఘణంగా గణతంత్రదినోత్సవ వేడుకలు



రాజుపాళెం, జనవరి26, ప్రభాతవార్త.
మండల పరిదిలోని గ్రామ గ్రామనా ప్రభుత్వ కార్యాలయాలలో, పాఠశాలలో గణతంత్రదినోత్సవ వేడుకలు అధికారులు, అధ్యాపకులు,విధ్యార్థులు ఘనంగా జరుపుకున్నారు.మండల రెవిన్యూకార్యాలయంలో తాసిల్దార్ ఇంద్రాణి,మండలపరిషత్కార్యాలంలో యంపిడిఓ సయ్యద్హున్నీసాలు జాతీయ పతానికాన్ని ఎగురవేశారు.ఈసందర్బంగా వారు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చాక పరిపాలన సౌలభ్యంకోసం రాజ్యాంగంను ఎర్పాటుచేసుకొని అధికారికంగా ప్రకటించిన రోజును పురష ్కరించుకొని మనందరం గణంత్రదినోత్సవంను జరుపుకొంటున్నామని.రాజ్యాంగంను ప్రతి ఒక్కరు గౌరవించ టంతో పాటు హక్కును అనుభవించేవిధంగా మన బాధ్యతలను కూడా తప్పక నిర్వర్తించాలని తెలిపారు.ఈకార్యక్రమంలో డిప్యూటి తాసిల్దార్ సాయి,ఏపిఓ గంగయ్య,ఇసి.జగన్మోహన్రెడ్డి, అశోక్,తదితరులు పాల్గోన్నారు.

## వైభవంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



ముద్దనూరు, జనవరి 26 ప్రభాతవార్త :
ముద్దనూరు మండల వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ప్రభుత్వ కార్యాలయాలలో ఆయా అధికారులు, ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలో అయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, జండా ఆవిష్కరణ జెండా వందనమ చేసి, అత్యంత వైభవంగా గణతంత్ర దినోత్సవ వేడుకను కొనియాడారు. అనంతరం పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ముద్దనూరు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



పులివెందుల, జనవరి 26, ప్రభాతవార్త :
వేముల మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఎంపీపీ చల్లా గంగాదేవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ చల్లా గంగాదేవి జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వాతంత్ర్యం తెచ్చిన ఎందరో త్యాగమూర్తుల పోరాటంతోనే సిద్దించిందని తెలిపారు. సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్రెడ్డి పాలనలో నిజమైన స్వాతంత్ర్యం ప్రజలకు వచ్చిందన్నారు. రాష్ట్రంలో ప్రజలందరు సుభిక్షంగా ఉన్నారని ఆమె కొనియాడారు. అలాగే వేముల తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు లక్ష్మినారాయణ, డిప్యూటి తహసీల్దారు త్రిభువన్రెడ్డి, పోలీసుస్టేషన్లో సీఐ గోవిందురెడ్డి, ఎస్సై ధనుంజయుడు, అలాగే అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జెండాను ఎగురవేశారు. వేముల సచివాలయం వద్ద సర్పంచి రామాంజనమ్మ, యురేనియం ప్రాజెక్టు వద్ద జనరల్ మేనేజరు ఎం.ఎస్.రావు, ఎస్ఎంఎస్ సీఈవో ఖలీల్సౌదాగర్, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో విజయరాఘవరెడ్డిలు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నరసింహారెడ్డి, ఎంపీటీసీ లక్ష్మిదేవి, కోఆప్షన్ సభ్యులు మండి మహబూబ్పీరా, సర్పంచి గంగరాజు, అధికారులు రమేష్, ఏపీఎం జిలాన్బాషా, పవన్, తదితరులు ఉన్నారు.

**పులివెందుల రూరల్ :** పులివెందుల పట్టణంలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ ఇన్ఛార్జి వైఎస్ మనోహర్రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, కౌన్సిలర్లు, పురపాలిక సిబ్బంది గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యాలయంలో ఛైర్మన్ చిన్నప్ప జాతీయ జెండాను ఎగురవేశారు. అర్బన్ పోలీసుస్టేషన్ ఆవరణలో సీఐ రాజు మువ్వన్నెల జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. అలాగే జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జిఎస్ఎస్ రాజు ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేశారు.

## పిటిఎం మండలంలో ఘనంగా 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



పెద్దతిప్ప సముద్రం, జనవరి 26 ప్రభాతవార్త :
74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం రోజున మండల కేంద్రమైన పిటిఎంతోపాటు వివిధ గ్రామ పంచాయతీల్లోని ప్రజా ప్రతినిధులు అధికారులు జాతీయ జెండాను ఎగరవేసి గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొదట పిటిఎంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మహమ్మద్. జడ్పిటిసి ఉంగరాల శివన్న ఎంపీడీవో గిరిధర్ రెడ్డి. సర్పంచ్ తమక శంకర్ ఏపీఎం సాంబశివ. ఎంఈఓ నారాయణ. హౌసింగ్ ఏఈ శ్రీనివాసులు ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులను అర్పించారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్ఐ మధు రామచంద్రుడు పోలీస్ సిబ్బంది కలిసి జాతీయ జెండాను ఎగరవేశారు. స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో ఇన్చార్జి తహసిల్దార్ విద్యాసాగర్ రెవెన్యూ సిబ్బంది కలిసి గణతంత్ర వేడుకలు జరుపుకున్నారు. అలాగే మండలానికి చెందిన టి సదుం. సచివాలయంలో స్థానిక సర్పంచ్ శారద ఉప సర్పంచ్ మధుకర్ రెడ్డి. సచివాలయ సిబ్బంది. మద్దయ్య గారి పల్లి. అంకిరెడ్డిపల్లి పంచాయతీలోని కొండయ్య గారి పల్లి లో గల పాఠశాల. పులికల్లు పాఠశాల. నవాబు కోట పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మహమ్మద్. జడ్పిటిసి ఉంగరాల శివన్న. ఎంపీడీవో గిరిధర్ రెడ్డి. సర్పంచులు పూల గిరీష్. అనసూయ మంజునాథరెడ్డి. నారాయణ రెడ్డి. ఎంపీటీసీలు కార్యం చంద్ర. సయ్యద్ బాషా. ఉ త్తన్న. కోఆప్షన్ ఖాదర్ వలీ. వైసీపీ నాయకులు మెకానిక్ చంద్ర. సాధిక్ భాష. ఆర్డబ్ల్యూఎస్ మెకానిక్ చంద్ర శేఖర్. సచివాలయన సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

**ఉత్తమ సేవలకు కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా ప్రతం**

పిటిఎం మండలానికి చెందిన మండల వ్యవసాయ అధికారి ప్రేమలత అలాగే ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ హరి లకు ఉత్తమ అవార్డులను 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ గిరీష్. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, జాయింట్ కలెక్టర్ తమీమ్ ఆన్సరియా. చేతుల మీదుగా గురువారం పోలీస్ పేరేడ్ మైదానంలో తమ విధి నిర్వహణలో ఉత్తమమైన విధి నిర్వహణ విశిష్ట సేవలను అందించినందుకు వారిని అభినందిస్తూ ఉత్తమ అవార్డులను అందజేసినట్లు వారు తెలిపారు. మండల అధికారులకు ఉత్తమ అవార్డు ప్రశంస పత్రాలను అందుకోవడం పట్ల మండల వ్యవసాయ అధికారిని ప్రేమలత. ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ హరి లకు తోటి అధికారులు, మిత్రులు వర్షం వ్యక్తం చేశారు.

## ఉత్తమ ప్రదర్శనకు ప్రశంసలు



వేంపల్లె, జనవరి 26, ప్రభాతవార్త :
జిల్లా కేంద్రమైన కడపలో గురువారం జరిగిన 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో వేంపల్లె శ్రీస్వామి వివేకానంద ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు మంచి ప్రదర్శనతో ప్రతిభ చూపారు. మనదేశం.. భారతదేశం.. మనమంతా భారతీయులం.. అన్న దేశభక్తి గీతం వందలాది మంది ప్రేక్షకుల హర్షధ్వానాలు అందుకుంది. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రామాంజనేయరెడ్డి, హెచ్ఎం ఊర్మిళ, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు




చాపాడు, జనవరి 26, ప్రభాతవార్త :
74వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ప్రభుత్వ కార్యాలయాలలోజాతీయ జెండా ఎగురవేశారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు, తాసిల్దారు.జె .ఎస్. సుభాని. జాతీయ జెండా ఎగురవేసి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. స్థానిక గ్రంథాలయం నందుగ్రంథాలయ అధికారి శివశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## ఘనంగా గణతంత్ర వేడుకలు



దువ్వూరు, జనవరి 26, ప్రభాతవార్త:
మండల పరిధిలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో, ప్రైవేటు పాఠశాలలో గురువారం ఘనంగా 74వ గణతంత్ర వేడుకలను నిర్వహించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, తహసీల్దారు కార్యాలయం వద్ద తహసీల్దారు షఫీ, పోలీసు స్టేషన్ వద్ద ఎస్సై రాఘవేంద్రరెడ్డి, కృష్ణంపల్లె సచివాలయం వద్ద జడ్పీటీసీ కృష్ణయ్య, అలాగే వివిధ ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఆయా శాఖల అధికారులు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా వక్తలు వేడుకలు గురించి వివరించారు. దువ్వూరు పంచాయతీ వద్ద సర్పంచ్ చెంద్రాయుడు జాతీయ జెండాను ఎగురవేశారు.

## ఎంపిడిఓ రమణారెడ్డికి ప్రశంసాపత్రం



ముద్దనూరు, జనవరి 26 ప్రభాతవార్త :
విధి నిర్వహణలో ఉత్తమ సేవలను అందించినందుకు, కలెక్టర్ విజయరామరాజు ముద్దనూరు ఎంపిడిఓ ఎం.వి.రమణారెడ్డి కి గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రసంశా పత్రాన్ని అందించారు. జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఈ ప్రసంశా పత్రాన్ని అందుకోవడం పై ఎంపిడిఓ రమణారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మండల ప్రముఖులు ఆయన కు అభినందనలు తెలిపారు.

## వేంపల్లెలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు




జాతీయ నాయకులు, భరతమాత వేషధారణలోని విద్యార్థులతో ఉషాకిరణ్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ రమణారెడ్డి
దేశభక్తి గీతానికి నృత్యం చేస్తున్న శ్రీచైతన్య ఉన్నత పాఠశాల విద్యార్థులు

వేంపల్లె, జనవరి 26, ప్రభాతవార్త :
వేంపల్లెలో గురువారం 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉషాకిరణ్ ఉన్నత పాఠశాలలో కరస్పాండెంట్ బిఎస్ రమణారెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేసి గౌరవవందనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు దేశభక్తి కలిగి ఉండి దేశ సమగ్రాభివృద్ధికి భాగస్వాములు కావాలని తెలిపారు. ఎంతోమంది మహనీయుల త్యాగఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యమన్నారు. విద్యార్థిని, విద్యార్థులు భరతమాత, జాతీయ నాయకుల వేషధారణలు ధరించి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

**శ్రీచైతన్య ఉన్నత పాఠశాలలో :** వేంపల్లె శ్రీచైతన్య ఉన్నత పాఠశాలలో కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. పిల్లలకు, తల్లిదండ్రులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పిల్లలు భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగాలని చెప్పారు. విద్యార్థులు నృత్యాలు చేసి, పిరమిడ్ విన్యాసాలతో అలరించారు.

**ప్రభుత్వ కార్యాలయాల్లో :** వేంపల్లె గ్రామ పంచాయతీ కార్యాలయం నందు పంచాయతీ కార్యదర్శి రవిశంకర్రెడ్డి ఆధ్వర్యంలో సర్పంచి ఆర్.శ్రీనివాసులు చేతుల మీదుగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే లైబ్రరీలో అధికారిణి వనజాకుమారి జాతీయ జెండాను ఎగురవేశారు. ఎంపీడీవో కార్యాలయం, తహసీల్దారు కార్యాలయం, పోలీసుస్టేషన్, తేజ ఉన్నత పాఠశాలలో కరస్పాండెంట్ మహదేవరెడ్డి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. నారాయణ పాఠశాలలో కరస్పాండెంట్ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించి సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. శ్రీరాఘవేంద్ర పాఠశాలలో కరస్పాండెంట్ భోగరాజు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. స్వామి వివేకానంద ఉన్నత పాఠశాలలో కరస్పాండెంట్ రామాంజనేయరెడ్డి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించి వేడుకలు నిర్వహించారు.

## దువ్వూరు వవైద్యాధికారి ప్రశంసా పత్రం



దువ్వూరు, జనవరి 26, ప్రభాతవార్త:
దువ్వూరు పీహెచ్సీ నందు ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించినందుకు గణతంత్ర వేడుకల్లో కడపలో దువ్వూరు వైద్యాధికారి డా.షమీరాకు ప్రశంసా పత్రం అందజేశారని వైద్య సిబ్బంది తెలిపారు. డాక్టర్ ఆధ్వర్యంలో ఈ ఏడాది మాతా శిశు సంరక్షణ సేవలు వంద శాతం, వ్యాధినిరోధక టీకాలు వంద శాతం, ఆయుష్మాన్భవ, భారత్ డిజిటల్ సర్వే తదితర కార్యక్రమాల్లో 86 శాతం, కరోనా వ్యాధినిరోధక టీకాలు వంద శాతం సాధించడంతో జిల్లా అధికారులు ప్రశంసా పత్రం అందించారు. డీఎంహెచ్వో నాగరాజు, డిప్యూటీ డీఎంహెచ్వో ఖాదర్వల్లీ, జిల్లా పరిపాలనాధికారి ఉమమహేశ్వర్కుమార్, నాగశిభూషణ్రెడ్డి ఆధ్వర్యంలో ఈ ప్రశంసా పత్రం అందజేశారు. డాక్టర్కు ప్రశంసా పత్రం రావడంతో స్థానిక వైద్యసిబ్బంది పూలమాల వేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది శివరామయ్య, మేరీ సువర్ణ, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు పొందిన తహసీల్దార్



పెండ్లిమర్రి, జనవరి 26, ప్రభాతవార్త:
పెండ్లిమర్రి మండలంలోని తహసీల్దార్ ఉదయ్భాస్కర్ రాజు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తూ ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరిస్తూ అందరికి అందుబాటులో ఉండడంతో గుర్తించిన జిల్లా అధికారులు గురువారం గణతంత్ర వేడుకల్లో ఆయన ఉత్తమ అవార్డును జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందుకోవడంతో పలువురు తహసీల్దారు అభినందించారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



పోరుమామిళ్ళ రూరల్, జనవరి 26ప్రభాతవార్త:
పోరుమామిళ్ళ మండలం రంగసముద్రం పంచాయతీలోని మహబూబ్ నగర్ తెలుగు ప్రాథమిక పాఠశాల యందు గురువారం గణతంత్ర ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పోరుమామిళ్ళ మండలం ఎంపిటిసి మహబూబ్ పీరా, మండల విద్యాశాఖాధికారి రఘురాములు హాజరై జాతీయ పతకాన్ని ఎగురవేసి విద్యార్థులకు స్వీట్స్ అందజేశారు. అలాగే పాఠశాల యందు పనిచేస్తూ ప్రస్తుతం పదోన్నతిపై వెళ్ తున్న ఎం. రమాదేవికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రోశయ్య, ఉపాధ్యాయులు రాజానందరెడ్డి, లక్ష్మీదేవి, సిఆర్పి జనార్దన్ ఘనంగా సన్మానించడం జరిగింది. అందులో భాగంగా విద్యార్థులకు అల్పాహారం కూడా ఏర్పాటు చేయడం జరిగింది.

## పెండ్లిమర్రిలో ఘనంగా గణతంత్ర వేడుకలు



పెండ్లిమర్రి, జనవరి 26, ప్రభాతవార్త:
మండలంలోని తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దార్ ఉదయ్ భాస్కర్రాజు, ఎంపీడీవో కార్యాలయంలో అల్తాఫ్ హుసేన్, ఎంఈవో కార్యాలయంలో సుజాత, పోలీసు స్టేషన్ వెలుగు తదితర కార్యాలయాల్లో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. అలాగే అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకు అవార్డులు



కలెక్టరు చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకుంటున్న సీఐ రాజు

పులివెందుల రూరల్, జనవరి 26, ప్రభాతవార్త :
74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవలు అందించినందుకు పులివెందుల అర్బన్ సీఐ రాజు కలెక్టరు, ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు. కడపలోని పోలీసు పెరేడ్గ్రౌండ్లో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో అర్బన్ సీఐ రాజు, ఎస్సై చిరంజీవిలు ఉత్తమ సేవలు అందించినందుకు ప్రశంసాపత్రం అందుకున్నారు.

## రైతాంగానికి సేవలు అందించడం హర్షణీయం



పులివెందుల, జనవరి 26, ప్రభాతవార్త :
రైతాంగానికి సేవలు అందించే విధంగా కోల్డ్స్టోరేజిని ఏర్పాటు చేయడం హర్షణీయమని మున్సిపల్ ఇన్ఛార్జి వైఎస్ మనోహర్రెడ్డి అన్నారు. గురువారం పులివెందులలోని మారుతిబజార్లో రైతాంగానికి సేవలందించే విధంగా వైఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ వీరారెడ్డి, వైకాపా నాయకుడు పద్మనాభరెడ్డిల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కోల్డ్ స్టోరేజిని వైఎస్ మనోహర్రెడ్డి రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, సివిల్ సప్లైస్ డైరెక్టరు హాల్ గంగాధర్రెడ్డి, మున్సిపల్ వైస్ఛైర్మన్ హాఫీజ్, కౌన్సిలరు లక్ష్మిప్రసన్న, రవి, ఇతర వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా తిరుపతిరెడ్డి నగర్లో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

పోరుమామిళ్ళ రూరల్, జనవరి 26ప్రభాతవార్త:
స్థానిక పోరుమామిళ్ళ పట్టణంలో తిరుపతి నగర్లో సిపిఐ ఆధ్వర్యంలో మూడు రంగు త్రివర్ణ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగా మనమందరం స్వేచ్ఛ, స్వాతంత్ర్య సమానత్వం పొందుతున్నామన్నారు. అనంతరం అందరూ మిఠాయిలు పంచుకొని జాతీయ గీతాన్ని ఆలపించారు.

## మండల వ్యాప్తంగా ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**వాడవాడలా రెపరెపలాడిన త్రివర్ణ జెండా**



చిట్వేలి, జనవరి 26 ప్రభాతవార్త
74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం చిట్వేలి మండలవ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. పల్లె పల్లెనా త్రివర్ణ జెండా రెపరెపలాడింది. కాగా మండల తహశిల్దారు మురళీకృష్ణ, రెవెన్యూ కార్యాలయం నందు తమ సిబ్బందితో కలిసి జెండా వందనం గావించారు. ఎస్ఐ సుభాష్చంద్రబోస్ పోలీసుస్టేషన్ ఆవరణంలో జెండా వందనం గావించారు. జిల్లా ఉన్నత పరిషత్ పాఠశాల నందు హెచ్ఎం కృష్ణమూర్తి ఆధ్వర్యంలో మండల ఎంపిపి చంద్ర, వైసిపి నాయకులు ఎల్వి మోహన్రెడ్డి, ఉమామహేశ్వర్రెడ్డి ముఖ్యఅతిథులుగా జెండా వందనం గావించారు. బాలుర బాలికల వసతిగృహాల్లోను, మండలంలోని అన్ని కార్యాలయాల్లో జెండా వందనం జరిగింది. చిట్వేలి గ్రామ పంచాయతి ఆవరణంలో ఉపసర్పంచ్ ఉమామహేశ్వర్రెడ్డి, పంచాయతి కార్యదర్శి రమణ, తమ సిబ్బందితో కలిసి జెండా వందనం గావించారు. శ్రీసాయివికాస్ పాఠశాల నందు కరస్పాండెంట్ తిరుమల రెడ్డయ్యానాయుడు ఆధ్వర్యంలోను, అక్షర హైస్కూల్లో కరస్పాండెంట్ మల్లికార్జున ఆధ్వర్యంలో, శ్రీపద్మావతి హైస్కూల్లో కరస్పాండెంట్ నరేష్, కుమార్ ఆధ్వర్యంలో జెండా వందనం, సాంస్కృతిక కార్యక్రమాలు, చిన్న పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించారు. అరబిక్ మదరసా ఇస్లామిక్ పాఠశాలలో ఎస్ఐ సుభాష్ చంద్రబోస్, కడప ఇస్లామిక్ వెల్ఫేర్ సొసైటి కన్వీనర్ అహ్మద్ బాషా, బాధ్యులు గాడి ఇంతియాజ్, ముస్లిం మతపెద్దలు తదితరులు జెండా వందనం గావించారు. మండల పరిధిలోని ప్రతి పాఠశాల, సచివాలయాల్లోను, ప్రభుత్వ కార్యాలయాల్లోను ప్రజాప్రతినిధులు, అధికారులు త్రివర్ణ పతాకం ఎగురవేసి జెండా వందనం గావించి అందరికి మిఠాయిలు పంచిపెట్టారు.

## మండలంలో ఘనంగా గణతంత్ర వేడుకలు

ఒంటిమిట్ట జనవరి26ప్రభాతవార్త:
మండలంలో గురువారం గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు . మండలంలోని ఆన్ని ప్రభుత్వం కార్యలయాలపై త్రివర్ణ పతాకం ను ఎగురవేశారు. ఎంపిడిఓ కార్యలయంలో ఎంపిపి గడ్డంజనార్ధన్రెడ్డి, తహసిల్దార్ కార్యలయంలో తహసిల్దార్ శ్రీనివాసులరెడ్డి, సిఐ కార్యలయంలో సిఐ పురుషోత్తం రాజు, పోలీసుస్టేషన్లో యస్ఐ మదుసూదన్రావు. ప్రభుత్వ ఆసుపత్రిపై డాక్టర్ హిమశ్వేతాతో పాటు ఆన్ని ప్రభుత్వ కార్యలయాల్లో, బ్యాంక్లో,ఫోస్టాఫీస్లో ఆయా ఆదికారులు త్రివరణ పతాకాన్ని ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రెడ్డయ్య తదితరులు పాల్గోన్నారు.

## బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు క్విజ్ పోటీలు



బద్వేలు అర్బన్, జనవరి 26 ప్రభాతవార్త :
శ్రీ కన్యకా పరమేశ్వరీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని విద్యార్థినీ, విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో క్విజ్ పోటీలను నిర్వహించారు. ముందుగా 24 టీమ్లకు ప్రిలిమినరీ క్విజ్ పరీక్షలు నిర్వహించి, అందులో నుండి 6 టీమ్లకు క్విజ్ ఫైనల్ పోటీలు నిర్వహించగా 9వ తరగతికి చెందిన మెర్సీ రాణి, మౌనిక మొదటి బహుమతి, 10వ తరగతి చదువుతున్న పవన్ తేజ, మహమ్మద్ హబీబ్ రెండవ బహుమతి, 10వ తరగతి చదువుతున్న జి.దస్తగిరి, ఎ.విష్ణువర్ధన్ మూడవ బహుమతి పొందారు. కళాశాల పూర్వ విద్యార్థి అమెరికాలో నివసిస్తున్న బద్వేలు పట్టణ వాసి ముచ్చర్ల సతీష్ బాబు క్విజ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు కెఎస్ఆర్యం కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్లో తన మిత్రుడైన క్విజ్ మాస్టర్ రియాజ్ బాషాచే ఈ క్విజ్ పోటీలను నిర్వహింప చేసి బహుమతులను అందజేశారు. అనంతరం క్విజ్ మాస్టర్ రియాజ్ బాషా మాట్లాడుతూ బాలుర ఉన్నత పాఠశాలలో చదివిన ముచ్చర్ల సతీష్ బాబు ఎంతో ఉన్నత స్థాయికి చేరుకొని తాను చదువుకున్న పాఠశాలను మరువకుండా ఆ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి వారికి బహుమతులను అందజేయడం ఎంతో అభినందనీయం అన్నారు. అలాగే ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్న ముచ్చర్ల సతీష్ బాబు సేవలను వారు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సోషల్ అసిస్టెంట్ సుధాకర్ రెడ్డి, సైన్స్ అసిస్టెంట్ సత్యానంద రెడ్డి, శ్రీనివాసులు, తెలుగు అసిస్టెంట్తో పాటు పలువురు పాల్గొన్నారు.

